# రాష్ట్ర వ్యాప్తంగా ఏజెన్సీ ప్రాంతం లో త్రాగు నీటి ఎద్దడీ నివారించాలి

-తెలంగాణ గిరిజన సంఘం డిమాండ్




హైదరాబాద్,మార్చి31 వుదయం ప్రతినిధి): రాష్ట్ర వ్యాప్తంగా ఉష్ణ గ్రతలు పెరుగుతున్న సందర్భం లో మార్చి నెల నుండి మంచి నీటి కోసం ఏజెన్సీ ఆదివాసీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే ఏజెన్సీ ప్రాంతం లో త్రాగు నీటి ఎద్దది నివారణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక యాక్షన్ ప్లాన్ అమలు చేయాలనీ తెలంగాణ ఆడివాసీ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎంపీ మీడియం బాబురావు డిమాండ్ చేశారు. సోమవారం హైదరాబాద్ లో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి ప్రారంబానికి ముందే ఏజెన్సీ లో నీటి మట్టం తీవ్రంగా పడిపోవడం త్రాగునీటి కోసం ఆదివాసీలు కిలోమీటర్ల దూరం లో బావులు, చెలిమేలా నీటి కోసం గంటల కొద్దీ పడిగాపులు కావాల్సిన దుస్థితి ఏజెన్సీ లో నెల కొందని ఆవేదన వ్యక్తం చేశారు తక్షణమే ఆదివాసీ గ్రామాల్లో త్రాగు నీరు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో ఆదివాసీలకు కేటాయింపులు పెంచినట్టు చూపిన గత కేటాయింపులు ఖర్చులు చూసినప్పుడు తీవ్ర వ్యత్యాసం ఉంది కేటాయించిన బడ్జెట్ లో అనేక డిపార్ట్మెంట్ లకు అభివృద్ధి పేరుతో నిధుల మల్లింపు చేస్తుందని విమర్శించారు

ఏకలవ్య పాఠశాలలో హిందీ తప్పనిసరి చేస్తూ పాఠశాలలో సిబ్బంది నియామకం పేరుతో స్థానిక ఆదివాసీల కు అన్యాయం చేసిందని విమర్శించారు ఈ కార్యక్రమం లో సంఘం రాష్ట్ర కార్యదర్శి పూసం సచిన్ ఉపాధ్యక్షులు కారం పుల్లయ్య,బండారు రవి కుమార్, శ్రీనివాస్ కమిటీ సభ్యులు మాలశ్రీ, ఉయిక విష్ణు, రాజేష్, దామోదర్ ఆత్రం తనుష్ తదితరులు పాల్గొన్నారు

# భక్తి శ్రద్ధలతో మైనారిటీ సోదరులు ప్రార్థనలు..

## మైనార్టీ సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల మార్చి 31 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ అల్లమయ్య గుట్ట ప్రాంతంలో గల ఈద్గాలో రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరులు ఉదయాన్నే ప్రార్థన స్థలాలకు చేరుకుని సామూహిక ప్రార్థనలు చేశారు మత గురువులు బోధించే సందేశాలను శ్రద్ధగా విన్నారు ఈద్ ఉల్ ఫితర్ సందర్భంగా కోరుట్ల పట్టణ సర్కిల్ సురేష్ బాబు భారీ పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు లాయిలా హ్ ఇల్లల్లాహు మొహమ్మదుర్రసూ లిల్లాహ్-అల్లాహు అక్బర్ నినాదాలతో మసీదులు ఈద్గాలు ఇతర ప్రార్థన స్థలాలన్నీ మారుమోగాయి ఈద్-ఉల్-ఫితర్ వేడుక సందర్భంగా కోరుట్ల పట్టణంలో సోమవారం రంజాన్ వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు ఉదయం ముస్లిం సోదరులు ప్రార్థన స్థలాలన్నీ కిటకిటలాడాయి సామూహిక ప్రార్ధనలు అనంతరం మత గురువులు అందించే ధర్మ సందేశాలను విన్నారు పట్టణంలోని అల్లమయ్య గుట్ట వద్ద గల ఈద్గా మజీద్ జామే మజీద్ తో పాటు ఇతర మసీదులలో ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రార్థనల్లో పాల్గొన్నారు ట్రాఫిక్ అంతరాయం తోపాటు ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా సిఐ సురేష్ బాబు ఎస్సైలు శ్రీకాంత్ శ్యామ్ రాజ్ రాం చంద్రం ల ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు మున్సిపల్ పోలీస్ శాఖ విద్యుత్ శాఖ వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ఈద్గాల





వద్ద అన్ని ఏర్పాట్లు చేశారు ఎండ తీవ్రత వల్ల సామూహిక ప్రార్థనలను 10 గంటల లోపే ముగించారు ఈద్గా వద్ద మత గురువు మౌలానా షఫీ నాద్వి ప్రత్యేక నమాజ్ చేయించి ముస్లిం సోదరులకు మత సందేశాన్ని అందించారు అల్లా దయతో అందరూ బాగుండాలని పేర్కొన్నారు మారుతున్న నేటి సమాజంలో ప్రతి ఒక్కరు ప్రేమను పెంచాలని స్వార్థన్ని విడాలన్నారు నమాజ్ అనంతరం ముస్లిం సోదరులు తమ సమీప ముస్లీయేతర స్నేహితులను ఇండ్లకు ఆహ్వానించి సేమియా పాయసం వడ్డించి వారితో ఆనందం పంచుకున్నారు నమాజ్ కంటే ముందు చిత్ర దానాలు చెల్లించారు ఈద్గా మసీద్ ల వద్ద దానధర్మాలు చేశారు ఈ సందర్భంగా మత గురువులు మాట్లాడుతూ సమాజంలో మానవుల మధ్య ప్రేమ సమానత్వం సోదర భావం ఐక్యత సామరస్యం పరస్పర అవగాహన పెంపొందించాలన్నారు మానవులు పరస్పరం కలిసి మెలిసి ఉండాలని ఒకరినొకరు అర్థం చేసుకోవాలని మనసులో ని కల్మషాన్ని కడిగేసి గుండె నిండా ప్రేమను నింపుకోవాలన్నారు ఎవరికి కష్టమొచ్చినా అందరూ బాధపడాలని మనం సంతోషంలో అందరిని భాగస్వాములు చేయాలన్నారు రంజాన్ మాసంలో అలవర్చుకున్న ప్రేమ సహనం త్యాగం పరోపకారం సుగుణాలను మిగతా 11 నెలల్లో కూడా ఆచరించాలన్నారు దేవుడు మానవాళి పై కురిపించిన అనుగ్రహాలన్నింటిలో పవిత్ర ఖురాన్ అవతరణ గొప్ప అనుగ్రహమన్నారు మానవుడి భౌతిక అవసరాల కోసం సృష్టిలో అనేక ఏర్పాట్లు చేసిన దైవం వారి పారలౌకిక సాఫల్యాన్ని ఖురాన్ ద్వారా మార్గదర్శకత్వం చేశాడని రంజాన్ మాసంలో నెల రోజులపాటు ఉపవాస దీక్షలతో కూడిన శిక్ష ఇచ్చాడని అన్నారు రంజాన్ లో అలవర్చుకున్న క్రమశిక్షణ మిగతా జీవితంలో ఆచరించాలని తన





సందేశంలో సూచించారు ఉపవాస వల్ల పేదవారికి ఆకలి బాధలు తెలియాలన్నారు సమాజంలో పేద సాదన పట్ల బాధ్యతతో మసలుకోవాలని పరుల కష్టసుఖాల్లో పాలుపంచుకోని మేమున్నామన్న భరోసా కల్పించాలన్నారు ప్రతి ఒక్కరు ధర్మాన్ని ఆచరించడానికి ప్రయత్నిస్తే చెడులు దుర్మార్గులు గణనీయంగా తగ్గిపోతాయన్నారు ప్రేమ పరోపకారం సామరస్యానికి ప్రతీక అయిన రంజాన్ స్ఫూర్తి నిరంతరం కొనసాగించాలని వారు ఆకాంక్షించారు అల్లమయ్య గుట్ట వద్ద గల ఈద్గాలో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు లు ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు వారు ముస్లిం సోదరులకు అలాయ్ బలాయ్ లు చేసుకుంటూ ఈద్ ముబారక్ తెలిపారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అన్నం అనిల్ పుప్పాల ప్రభాకర్ ఆడెపు మధు కాంగ్రెస్ పార్టీ వివిధ హొదాల నాయకులు కార్యకర్తలు భారత రాష్ట్ర సమితి పార్టీ కోరుట్ల మండల అధ్యక్షులు దారిశెట్టి రాజేష్ జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు చిటి వెంకట్రావు పలువురు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హొదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# రాజీవ్ యువ వికాసం ఏప్రిల్ 20 వరకు పొడిగించాలి

– బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు తాటిపాముల వెంకట్రాములు



హనుమకొండ, మార్చి 31(వుదయం జిల్లా ప్రతినిధి) : రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకానికి రేషన్ కార్డు తప్పనిసరి నిబంధన తొలగించి, దరఖాస్తు చేయడానికి గడువును ఏప్రిల్ 5 నుండి కనీసం 15 రోజులు పెంచాలని బీసీ హక్కుల సాధన సమితిరాష్ట్ర అధ్యక్షుడు తాటిపాములవెంకట్రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ ,ఎస్టీ, బీసీ ,మైనార్టీ, ఈబీసీ నిరుద్యోగులైన యువతకు రూ. ఒక లక్ష నుండి నాలుగు లక్షల వరకు సబ్సిడీతో కూడిన రుణాలు అందజేసి ఉపాధి కల్పించే మంచి సంకల్పంతో ప్రవేశ పెట్టిన రాజీవ్ యువవికాసం పథకం స్వాగతించదగినదన్నారు. కానీ ఇందులో పెట్టిన నిబంధనలు నిరుద్యోగ యువతకు గుదిబండగా మారాయన్నారు. గత పదేళ్లుగా లక్షలాధి మంది అర్హత కలిగిన పేదవారు రేషన్ కార్డుల కోసం అనేకసార్లు దరఖాస్తులు చేసుకొని ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ చెప్పులరిగేలా తిరిగిన గత ప్రభుత్వం కానీ ఈనాటి ప్రభుత్వం గానీ ఇంతవరకు రేషన్ కార్డులు పంపిణీ చేయలేదని, అలాంటప్పుడు రేషన్ కార్డులు లేని వారు దరఖాస్తులు ఎలా పెడతారని ఆయన ప్రశ్నించారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని రేషన్ కార్డు తప్పనిసరి అనే నిబంధన తొలగించాలన్నారు. దరఖాస్తుదారులకుఅవసరమైననివాసం,ఆదాయం ,కులము సర్టిఫికెట్ల కోసం మీ సేవా కేంద్రాలలో అప్లై చేసితిరిగి తిరిగి ఇబ్బందులపాలవుతున్నారని వారికి యుద్ధప్రాతి పదికన అందించే ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని వెంకట్రాములు డిమాండ్ చేశారు. నిరుద్యోగులకు న్యాయం జరిగేందుకు రాజీవ్ యువ వికాసం పథకం నిబంధనలలోమార్పులుచేర్పులు చేసిగడువును ఏప్రిల్ 15 వరకు పొడిగించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు

# ఇంటి పన్ను వసూలులో అయిజ మున్సిపాలిటీ రాష్ట్రంలోనే నాలుగో స్థానం

## 15 ఆర్థిక సంఘం నిధులకు అర్హత సాధించిన అయిజ మునిసిపాలిటీ



అలంపూర్ మార్చి 31 (వుదయం ప్రతినిధి)జోగుల్లాంబ గద్వాల జిల్లా అయిజ పురపాలక సంఘం 2024-25 ఆర్థిక సంవత్సరం ఆస్తిపన్ను వసూలు లో రాష్ట్రంలో నాలుగో స్థానం సాధించామని మునిసిపల్ కమిషనర్ సైదులు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పురపాలక సంఘం ఏర్పడిన నాటి నుండి ఇప్పటి వరకు ఎన్నడు లేనంతగా ఈ సంవత్సరం ఆస్తి పన్నులు 95% శాతం వసూలు చేశామని తెలిపారు. మొత్తంగా(1.82 కోట్లు) ఒక కోటి ఎనబై రెండు లక్షల రూపాయల డిమాండ్ ఉండగా(1.62 కోట్లు) ఒక కోటి అరవై రెండు లక్షల రూపాయలు వసూలు చేయడం జరిగిందని ఇదే మన అయిజ మునిసిపాలిటీ అత్యధిక వసూళ్లు సాధించిన సంవత్సరం ఇదే అని తెలిపారు. ప్రతి సంవత్సరం పేరుకుపోయిన బకాయితో వసూళ్ల శాతంలో వెనుకబడి ఉండేవాళ్ళమని,పోయిన సంవత్సరం, ఈ సంవత్సరం బకాయిదారులపై ఎక్కువ దృష్టి సారించి వసూళ్లు చేయడం జరిగిందని, అందుకే ఈ సంవత్సరం ముందంజలో ఉన్నామని తెలిపారు. దీనితో వచ్చే సంవత్సరం ఇంకా సులభంగా వసూళ్లు చేయడం సాధ్యమవుతుందని తెలిపారు. కార్యాలయంలో పనిచేసే ప్రతిఒక్క బిల్ కలెక్టర్లు మరియు వార్డు ఆఫీసర్లు ముఖ్యంగా ఆర్ ఐ విజయ్,ఆర్ ఓ లక్ష్మన్న తమ శక్తివంచన లేకుండా వసూలు చేశారని కొనియాడారు. పన్నులు సకాలంలో చెల్లించి ఇంత శాతం వసూలుకు సహకరించిన పట్టణ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో మునిసిపల్ సీనియర్ అసిస్టెంట్ లక్ష్మన్న, విజయ్, వార్డు ఆఫీసర్లు భరత్, రామకృష్ణ, బిల్ కలెక్టర్లు అజ్మీర్ ఖాజా, ఆడివన్న, మహేంద్ర నాథ్, నరేష్, నాగరాజు, ఆంజనేయులు, శ్రీ వీరేష్,శ్రీ రాకేష్,తదితరులు పాల్గొన్నారు.

# స్వేరో నెట్వర్క్ అధ్వర్యంలో ఆరోగ్య జాతర కార్యక్రమం



గద్వాల మార్చి 31 (వుదయం ప్రతినిధి) మార్చి 15 నుంచి ఏప్రిల్ 14 వరకు భీమ్ దీక్ష మాసంలో భాగంగా స్వేరో నెట్వర్క్ ఆధ్వర్యంలో సోమవారం జోగులాంబ గద్వాల్ లో ఆరోగ్య జాతర కార్యక్రమం జరిగింది. మెడికవర్ హాస్పటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ చెకప్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. డాక్టర్ మహేశ్వర్ రెడ్డి క్లస్టర్ హెడ్ మాట్లాడుతూ ఆరోగ్య పరిరక్షణ ధ్యేయంగా మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో బి పి, షుగర్, ఈ సి జి ఆంటీ విలువైన పరీక్షలు ఉచితంగా స్వేరో నెట్వర్క్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం అభినందనీయమని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్వేరో రాష్ట్ర కమిటీ దేవన్న, స్వేరో ఉపాధ్యక్షులు గద్వాల్ రఫీ, గోపాల్ రెడ్డి, కృష్ణారెడ్డి, సీనియర్ సిటిజెన్ గద్వాల్ మోహన్ రావు, డివై రామన్న, పల్లె రాజు, వినోదు, సుధాకర్, అశోక్, మధు, మను రెడ్డి, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఉప్పలపాటి సుబ్బారావు దశ దిన కర్మ హాజరైన మాజీ ఎంపీ నామ



సత్తుపల్లి మార్చి 31 (వుదయం ప్రతినిధి)వేంసూరు మండలం దూళ్ల కొత్తూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఉప్పలపాటి సుబ్బారావు దశ దిన కర్మకు బిఆర్ఎస్ మాజీ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు వేంసూర్ బిఆర్ఎస్ మండల నాయకులతో హాజరై సుబ్బారావు చిత్ర పటానికి పూలు వేసి నివాళ్ళు అర్పించినారు.

అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా సుబ్బారావు తో తనకు ఉన్న అనుబంధాన్ని వారి కుటుంబ సభ్యులు వెంకటేశ్వరరావు, సత్యనారాయణ, కృష్ణయ్య, భాను, విజయ్ లతో గుర్తు చేసుకున్నారు. నామ వెంట బిఆర్ఎస్ నాయకులు తాళ్లూరి జీవన్, వైరా బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, మొండితోక జైకర్, రంగిశెట్టి కోటేశ్వరరావు, కొరారి రాఘవరావు, గొడ్డేటి మాధవరావు వేంసూర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పాల వెంకటరెడ్డి, మాజీ ఎంపీపీ పొగుట్ల వెంకటేశ్వరరావు, మారోజు సురేష్, మాజీ వైస్ ఎంపీపీ దొడ్డ వెంకట కృష్ణారెడ్డి, పుచ్చకాయల శంకర్ రెడ్డి, కంటే వెంకటేశ్వరరావు, మిరియాల ప్రసాద్, కూరపాటి చెన్నారావు వేండా వెంకటేశ్వరరావు, మందడపు ఆశోక్ కుమార్, లగడపాటి శ్రీను, చిత్తారు ఇందుమతి, భూక్య జ్యోతి, నామ సేవ సమితి పాల్వంచ రాజేష్, రేగళ్ల కృష్ణ ప్రసాద్ తో పాటు పలువురు బిఆర్ఎస్ నాయకులు, శ్రేయోభిలాషులు ఉన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుడు ఉప్పల రతంగపాణి రెడ్డికి నివాళులు అర్పించిన అఖిలపక్ష కమిటీ నాయకులు



అలంపూర్ మార్చి 31 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా, ఐజ మండలం మండలంలోని ఉప్పల గ్రామంలో స్వర్గస్తులైన రతంగపాణి రెడ్డికి నివాళులర్పించారు. ఈయన తెలంగాణ ఉద్యమ మలి దశలో ఐజ మండలంలో తెలంగాణ ఉద్యమంలో పనిచేసిన అనేకమంది కార్యకర్తల్లో ఉప్పల రతంగపాణిరెడ్డి ఒకరు ఈయన తెలంగాణ ఉద్యమంలోనే కాదు అనేక ప్రజా సంఘాలలో ముఖ్యంగా దండోరా ఉద్యమంలో కూడా పనిచేసి ప్రజల పక్షాన నిలిచాడు. తెలంగాణ ఉద్యమంలో సిరిసిల్ల చేనేత కార్మికుల ఆర్థిక సహాయ కోసం పార్టీ ఇచ్చిన పిలుపులో భాగంగా అల్లంపూర్ కి నాగర్ దొడ్డి వెంకట్ రాములుతో పాటు రతంగపాణి రెడ్డి కూడా ప్రమాదానికి గురైనాడు. చావు బతుకుల మధ్య కోలుకొని తిరిగి తెలంగాణ ఉద్యమంలో పాల్గొంచుకోవడం అభినందనీయం. అటువంటి వ్యక్తి ప్రజాసంఘాల ప్రేమికుడు ఈరోజు స్వర్గస్తులు కావడం బాధాకరమని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ ఈరోజు అఖిలపక్ష కమిటీ నాయకులు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాగర్ దొడ్డి వెంకట రాములు, దండోరా ఆంజనేయులు, ఎస్సీ హనుమంతు, పులికల్ భీమన్న, రైటర్ కొండ తదితరులు పాల్గొన్నారు.

# విశ్వవసు నామ సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



(గద్వాల మార్చి 31 వుదయం ప్రతినిధి ) సోమవారం రోజు విశ్వవసు నామ సంవత్సర క్యాలెండర్ ను శివ శంకర దేవస్థానం తెలుగుపేట నందు వనపర్తి చీఫ్ ప్రమోటర్ పుట్ట బాలరాజు ఆవిష్కరించారు ఆయన మాట్లాడుతూ విశ్వ వసు నామ సంవత్సరంలో మత్స్యకారులు సంతోషంగా ప్రేమ అనురాగాలతో వర్ధిల్లాలని కోరుకున్నారుమరియు ఉగాది పచ్చడిని మత్స్యకారులకు అందజేశారు ఉగాది పచ్చడిలో ఆరు షెడ్రుచులు ప్రకృతి ఇచ్చే కొత్త పంటలతో తయారుచేయబడతాయని తెలిపారు మరియు ఈ సంవత్సరంలో మత్స్యకారులు ఉత్సాహంగా గౌరవంతో ఆనందంగా ధన సంపదలతో ఐశ్వర్యం పెంచుకోవాల్సిందిగా మత్స్యకారులను కోరారు ఈ యొక్క కార్యక్రమంలో శ్రీ చెన్నకేశవ మత్స్య పారిశ్రామికసహకార సంఘం అధ్యక్షులు జి వెంకట్రాముడు అమరవాయి సొసైటీ అధ్యక్షులు వెంకట్రాములు తాటికుంట అధ్యక్షులు జయరాములు బైరి నరసింహులు చిన్న లక్ష్మన్న మెకానిక్ మధు దవులన్నతదితరులు పాల్గొన్నారు

# ఆర్ కే పి లో ఘనంగా ఈద్-ఉల్-ఫితర్ ఈద్ పండుగ



రామకృష్ణాపూర్ /మార్చి 31 (వుదయం ప్రతినిధి) రామకృష్ణాపూర్ ముస్లిం మైనారిటీ వెల్ఫేర్ ఈద్గా కమిటీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో రంజాన్ పండుగను జరుపుకున్నారు. ఈద్గా నందు ముస్లిం సోదరులకు మదీనా మస్జీద్ ఇమామ్ రంజాన్ పండుగ విశిష్టత తెలియచేసి,ఈద్ -ఉల్ -ఫితర్ ఈద్ నమాజ్ బిలాల్ మస్జీద్ ఇమామ్ అబ్దుల్ అజీజ్ నమాజ్ చదివించి ప్రత్యేక ప్రార్థన చేశారు. ఈ ప్రత్యేక ప్రార్థన లో ముఖ్య అతిథిగా చెన్నూర్ ఎంఎల్ఏ డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి పాల్గొన్నారు.ఎంఎల్ఏ ముస్లింల అభివృద్ధి కోసం నియోజకవర్గంలో కోటి ఆరు లక్షల నిధులతో పనులు ప్రారంభించడం జరిగిందని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు అన్ని మస్జీద్ ల సదర్ కమిటీ సభ్యులు అక్బర్ అలీ,ఆరీఫ్, యాకుబ్ అలీ, సలీమ్, ఇమ్రాన్, తహర్, గౌస్, మేరజ్,ఖాజా, అబ్బాస్, తాజ్, అఫ్జల్, తదితరులు పాల్గొన్నారు.

# విలేఖరి కుటుంబాన్ని ఓదార్చిన నాగం శశి

నాగర్ కర్నూల్ మార్చి 31(వుదయం ప్రతినిధి) ఫిబ్రవరి 22న ఆంధ్రప్రభ విలేకరి ఎస్. ఎస్. బాబు కుమారుడు యోగి వర్మ 27 ఆటాడుతూ హఠాత్తుగా మరణించారు.అంత్యక్రియలు ముగించుకొని నాగర్ కర్నూల్ కు చేరుకున్నారని తెలిసిన బిఆర్ఎస్ నాయకులు నాగం శశిధర్ రెడ్డి సోమవారం ఆ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. మీ కుటుంబానికి జరిగిన నష్టం ఎవరూ తీర్చలేదని ఆవేదన వ్యక్తం చేశారు.



మనసు నిబ్బరం చేసుకొని భవిష్యత్తు కర్తవ్యాన్ని నిర్వర్తించే మనోధైర్యం తెచ్చుకోవాలని సూచించారు.నాగం శశిధర్ రెడ్డి తో పాటు నాయకులు అర్థం రవి తిమ్మాజీపేట పాండు, కౌన్సిలర్ నరేందర్, ఐతోలు లక్ష్మయ్య, భీముడు, శ్రీపురం సత్యం. జర్నలిస్టులు హకీం కిషోర్, కంచర్ల శ్యామ్, గొడుగు సహదేవుడు మరియు కొంతమంది కార్యకర్తలు ఉన్నారు.

# ఘనంగా రంజాన్ వేడుకలు

పెద్దపల్లి, మార్చి31(వుదయం ప్రతినిధి): పెద్దపల్లి జిల్లా కేంద్రంలో సోమవారం రోజున రంజాన్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని చందపల్లి సమీపంలో ఈద్గ వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ తెలుపుకున్నారు. పలు పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

# సోదర భావంతో కలిసిమెలిసి ముందుకు సాగాలి

## ఎమ్మెల్యే డాక్టర్ కె.రాజేశ్ రెడ్డి



నాగర్ కర్నూల్ మార్చి 31(వుదయం ప్రతినిధి)ఇస్లాం మతానికి మూల స్తంభాలైన ఈమాన్ నమాజ్ రోజా జకాత్ హజ్ సూత్రాలను పాటిస్తూ ముస్లింలు సోదర భావంతో ముందుకు సాగుతూ పండగలను జరుపుకోవడం హర్షనీయమని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు సోమవారం రంజాన్ పండుగ సందర్భంగా జిల్లా కేంద్రంలోని శ్రీపురం రోడ్డులో గల ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు ఈ సందర్భంగా అక్కడికి చేరుకున్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాజేశ్ రెడ్డి ,ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులకు పండగ శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు సూత్రాలను పాటించడం ముస్లింలు గొప్ప అవకాశం గా భావిస్తారని అన్నారు. ప్రతి మతంలో ఆచార వ్యవహారాలను తెలిపే విధంగా మూల గ్రంధాలు ఉంటాయని వాటిని పాటిస్తూ శాంతి స్నేహం సహాయం అందించడమే లక్ష్యంగా ఈ ప్రాంతంలో హిందువులు ముస్లింలు క్రిస్టియన్లు పనిచేస్తున్నారని వారందరి సమస్యలను పరిష్కరించడమే తమ లక్ష్యం అన్నారు. ఖురాన్ లో పొందుపరిచిన నియమాల ప్రకారం రంజాన్ మాసమంత సూర్యోదయం నుండి సూర్యాస్తమం వరకు కఠిన ఉపవాసం ఉంటూ రంజాన్ రోజు దీక్షలను విరమిస్తూ ప్రత్యేక ప్రార్థనలు చేయడం గొప్ప వరమన్నారు ప్రతి ఒక్కరూ బలహీనతలు వ్యసనాలను జయించి మత గురువుల ప్రబోధాలను ఆచరిస్తూ ముందుకు సాగడం అలవర్చుకోవాలన్నారు అనంతరం ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అన్ని మతాలలో ఉండే సేవ దానధర్మాల గుణం అలవర్చుకొని ముందుకు సాగాలని ప్రభుత్వం కూడా సేవా కార్యక్రమాలకు మద్దతుగా ఉంటుందని అన్నారుఈ కార్యక్రమంలో మత పెద్దలతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు ముఖ్య నేతలు తదితరులు పాల్గొన్నారు

# రంజాన్ మాసంలాగానే ఏడాది మొత్తం నిష్టగా ఉండాలి

**-ప్రవక్త చూపిన మార్గమే దైవ మార్గం**
**- జామియా నిజామీయా ఆలిమ్ హాఫీజ్ షాకీర్ సిద్దిఖీ**

నాగర్ కర్నూల్ మార్చి 31(వుదయం ప్రతినిధి) పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింలు ఎంత నిష్టగా ఉన్నారో మిగతా 11 మాసాలు కూడా అంతే నిష్టగా మెలగాలని జామియా నిజామీయా ఆలిమ్ హాఫీజ్ షాకీర్ సిద్దిఖీ అన్నారు. ఈద్-ఉల్-ఫితర్ సందర్భంగా సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని శ్రీపురం రోడ్డు నగల ఈద్గాలో ఆయన ఆధ్యాత్మిక ప్రసంగం చేశారు. ఈ సందర్భంగా షాకీర్ సిద్దికి మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త ఆధారంగా దేవుడు ముస్లింలకు పవిత్ర రంజాన్ మాసాన్ని అందించారన్నారు. రంజాన్ మాసంలో ముస్లింలు నిష్టతో రోజా ఉండడమే కాకుండా తమ ఆస్తిలో ఉన్న దాని విలువ ఆధారంగా జకాత్ ద్వారా పేదలకు దానం చేయడం వంటి పనులను నిష్టతో చేశారన్నారు. అబద్ధాలు ఆడకుండా చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ మస్జిద్లలో ప్రత్యేక నమాజులను చదువుతూ నిష్టగా మెలగడం జరిగిందన్నారు. రాబోయే కాలంలో కూడా ఇదే నిష్టతో ఉంటూ మహమ్మద్ ప్రవక్త చూపిన మార్గంలో నడుస్తూ అల్లాకు దగ్గర కావాలని పిలుపునిచ్చారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ వడ్డీ వ్యాపారాలు మద్యం వ్యాపారాలు వంటి వాటి కీ దూరంగా ఉండాలని సూచించారు. ఇస్లాం మతం ఎంతో పవిత్రమైనదని సమాజం ఇస్లాం మతాన్ని ఆదరిస్తుందన్నారు. ఇస్లాం మతం పవిత్రతను కాపాడుతూ మన వ్యవహారం ఉండాలని సూచించారు. మహమ్మద్ ప్రవక్త దేవుడి ద్వారా మనకు అందించిన నమాజ్, రోజా, జకాత్,హజ్ వాటిని నిష్టగా అమలు చేస్తూ దైవ ప్రాప్తి పొందాలని సూచించారు. అనంతరం హాఫీజ్ మహబూబ్ అలీ మాట్లాడుతూ ముస్లింలు నిష్టగా ఉంటూ ఇస్లాం ధర్మాన్ని ముందుకు తీసుకువెళ్లాలన్నారు. ఇస్లాం మతం ఎంతో పవిత్రమైనదని దేవుడు మనిషిని భూమి పైకి పంపడం ద్వారా ఆయన చూపిన మార్గాలను దైవాంశ సంభూతుడైన మహమ్మద్ ప్రవక్త చూపిన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. దీంతోపాటు రంజాన్ మాసం ప్రాముఖ్యత మానవ జన్మ యొక్క విలువలు అనే అంశాన్ని వివరించారు.

**భక్తితో ఈద్-ఉల్-ఫితర్ నమాజు**

ఈద్-ఉల్-ఫితర్ ప్రత్యేక నమాజును జామా మస్జీద్ షాహి ఇమామ్ అబ్దుల్ హక్ తనయుడు హాఫీస్ మొహమ్మద్ అన్వారుల్ హక్ చదివించారు. ఈద్-ఉల్-ఫితర్ కుతుబ ను ఇమామ్ అబ్దుల్ హాక్ చదివించి ప్రత్యేక దువాను గావించారు. వక్ఫ్ కాంప్లెక్స్ కమిటీ కార్యదర్శి అబ్దుల్లాఖాన్ ఈద్గా వద్ద ఏర్పాట్లు చేసిన మునిసిపాలిటీ అధికారులకు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ముస్లింలకు శుభాకాంక్షలు తెలపడానికి వచ్చిన ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు శశిధర్ రెడ్డి, బీఎస్పీ నాయకులు కొత్తపల్లి కుమార్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఏ విధంగా ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ కూచకుల దామోదర్



రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ నాగం జనార్ధన్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డిలకు కూడా ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

మున్సిపల్ ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాట్లు

శ్రీపురం రోడ్డున గల ఈద్గాలో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటులు ఘనంగా చేశారు. ఈద్గా ఆవరణ అంతా పెండాల్స్ తోపాటు తివాచిలను పరిచి నమాజ్ చదవడానికి అనువుగా ఏర్పాటు చేశారు. అదేవిధంగా ఈద్గాకు పెయింటింగ్ మైక్ సెట్ నీటి సౌకర్యంతో పాటు పారిశుద్ధ్య పనులు ఘనంగా చేపట్టారు. ఇది వద్దా ఏర్పాట్లు చేసిన మున్సిపల్ అధికారులకు జిల్లా కలెక్టర్ ఇతర అధికారులకు ముస్లిం సంఘాలు మస్జిద్ కమిటీలు కృతజ్ఞతలు తెలిపాయి.

ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి

నాగర్ కర్నూల్ లోని ఈద్గా వద్ద ముస్లింలకు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ కూచకుల్లా రాజేష్ రెడ్డి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఒక్కొక్కరిని కలుస్తూ ఆ లింగనం చేసుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పలువురు ఫోటోలు దిగడానికి ఆసక్తి చూపుతూ ఎమ్మెల్యేతో సెల్ఫీలు దిగారు. అదేవిధంగా బీఆర్ఎస్ నాయకులు నాగం శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర నాయకులు కొత్తపల్లి కుమార్ ఆధ్వర్యంలో పండగ శుభాకాంక్షలు తెలిపారు. డి.ఎస్.పి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ఘనంగా రంజాన్ పండుగ వేడుకలు.

**గ్రామ పార్టీ అధ్యక్షుని శాలువతో ఘనంగా సన్మానం.**
**ముస్లిం సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు.**



ఖానాపురం మార్చి31(వుదయం ప్రతినిధి): మండలంలోని బుధరావుపేట గ్రామంలోని ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ పండుగ సందర్భంగా ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపి గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎస్కే లాల్ సాబ్ ను శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు చెడిపాక ఉపేందర్,మండల ప్రచార కార్యదర్శి పసునూరి వెంకన్న, మాజీ ఎంపీటీసీ లింగిడి వెంకటేశ్వర్లు, మాజీ వార్డ్ మెంబర్ గట్ల సుదర్శన్, మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి బత్తిని సునీల్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ చెడిపాక వినోద్ కుమార్, సీనియర్ నాయకులు మారగాని లింగయ్య, చెడిపాక చిన్న యాకయ్య, కమ్మంపటి యాకన్న, కత్తెరపల్లి రాజు,పాషా తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం రెండు హుండీలలో కానుకలు 86వేలు.

**ఘనంగా ఉగాది పర్వదిన వేడుకలు.**
**ఆలయ చైర్మన్ గొల్లపూడి సుబ్బారావు.**





ఖానాపురం మార్చి 31 వుదయం ప్రతినిధి.మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలోని రెండు హుండీలను ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయంలో ఆలయ అర్చక స్వామి పర్వతపు శివప్రసాద్ శాస్త్రి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఆలయ కమిటీ గ్రామస్తుల భక్తుల ఆధ్వర్యంలో హుండీల లెక్కింపు చేయగా 86వేల రూపాయల నగదు రెండు హుండీలలో వెల్లినట్లు ఆలయ చైర్మన్ గొల్లపూడి సుబ్బారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మాట్లాడుతూ సుమారుగా రెండు సంవత్సరాల నుండి ఉగాది పర్వదినం వరకు రెండు హుండీలలో 86 వేల రూపాయల నగదు కానుకల రూపంలో భక్తుల ప్రజలనుంచి ఆలయానికి చేరినట్లు ఆలయ చైర్మన్ తెలుపుతూ గ్రామంలోని భక్తులు ప్రజలు ప్రతిరోజు గుడికి వచ్చి స్వామివారి దర్శనం చేసుకుని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ బాధ్యులు గ్రామస్తులు భక్తులు శాఖమూరి హరిబాబు, యార్లగడ్డ రవి, బోడ పూలునాయక్, కుడికాల సతీష్, బొపిడి పూర్ణచందర్ రావు, వేములపల్లి రామ్మోహన్ రావు, దేవినేని వేణుకృష్ణ,దేవినేని వేణుగోపాల్ రావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భూనీరా సమేత వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఘనంగా ఉగాది వేడుకలు.

**12వేల232 రూపాయలు భక్తుల విరాళాలు.**
**ఆలయ చైర్మన్ మహాలక్ష్మి వెంకటనరసయ్య.**





ఖానాపురం మార్చి 31 వుదయం ప్రతినిధి.మండలంలోని బుధరావుపేట గ్రామంలోని శ్రీ భూ నీలా సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు ఆలయ చైర్మన్ మహాలక్ష్మి వెంకటనరసయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మాట్లాడుతూ ఉగాది, శ్రీరామనవమి, పుష్కర బ్రహ్మోత్సవాల ఖర్చులు నిమిత్తం గ్రామానికి చెందిన గిరగాని నరసయ్య 6116 రూపాయలు, కొండ్లమోహన్ 6116 రూపాయలను అందజేసినట్లు చైర్మన్ తెలుపుతూ ఇంకా భక్తులు ఎవరైనా ఉంటే స్వామివారికి నగదు రూపంలోగాని వస్తురూపంలోగాని విరాళాల రూపంలో ఆలయ కమిటీకి అందజేయాలని భక్తులను ప్రజలను చైర్మన్ కోరారు. అలాగే శ్రీ భూనిలా సమేత వెంకటేశ్వరస్వామి పుష్కరబ్రహ్మోత్సవాలు మే 13 నుండి 17 వరకు నిర్వహించబడునని తెలుపుతూ పుష్కరబ్రహ్మోత్సవాలకు దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చక స్వామి వేణు, ఆలయ కమిటీ సహాయ కార్యదర్శి చెడిపాక ఉపేందర్, భక్తులు గ్రామస్తులు బిక్కీ మురళి, కర్ర పిచ్చిరెడ్డి, జల్లి మధు, ఎల్లంశెట్టి ప్రసాద్, పసునూరి వెంకన్న, పరిటాల నాగేశ్వర్ రావు, పసునూరి నరసయ్య, గోదాదేవి అధ్యక్షురాలు పోలకం ప్రమీల, దుర్గాదేవి అధ్యక్షురాలు పెసరి రాణి తదితరులు పాల్గొన్నారు.

# మత్సకార్మికులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం

దుబ్బాక, మార్చి 31(ఎ.ఎం.ఎస్): రాష్ట్ర ప్రభుత్వం కార్మికులను అన్ని విధాలుగా ఆదుకోని అభివృద్ధికి తోడుపడుతుందని దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి సోమవారం అన్నారు. ఖాజాపూర్ గ్రామానికి చెందిన మత్స కార్మికులకు సొసైటీ కార్డు లైసెన్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం మత్స కార్మికులను పట్టించుకున్న పాపాన పోలేదని, రాష్ట్రప్రభుత్వం మత్స కార్మికులను అన్నివిధాలుగా ఆదుకుంటుందన్నారు.

# నిందితులను కఠినంగా శిక్షించాలి

**- ఊరుకొండ పేట ఘటన అత్యంత బాధాకరం**
**- బిజెపి రాష్ట్ర నాయకుడు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి**



మార్చి 31 వుదయం ప్రతినిధి నాగర్ కర్నూల్ జిల్లా : మహబూబ్నగర్ నియోజకవర్గం ఊరుకొండ మండలం లోని ఆంజనేయ స్వామి ఆలయం దగ్గర మహిళపై సామూహిక అత్యాచారం జరగడం అత్యంత బాధాకరమైన విషయం అని బిజెపి రాష్ట్ర నాయకుడు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి అన్నారు. నిందితులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని బిజెపి రాష్ట్ర నాయకుడు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆలయాల వద్ద కూడా మహిళల కు రక్షణ లేకుండా పోతుందని బిజెపి రాష్ట్ర నాయకుడు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఆలయాల వద్ద గట్టి పోలీసు భద్రత ఏర్పాటు చేయాలని కోరారు. ఈ ఘటనపై నాగర్ కర్నూలు జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ ప్రత్యేక శ్రద్ధ వహించి నిందితులకు తగిన శిక్ష పడేలా చూడాలని కోరారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

# పోలీస్ రాజు దంపతులకు హృదయ పూర్వక 28 పెళ్లిరోజు శుభాకాంక్షలు



(గద్వాల మార్చి 31 వుదయం ప్రతినిధి )పోలీస్ రాజు దంపతులకు 28 వసంతాలు పూర్తిచేసుకుని 29వ వసంతంలోకి అడుగుపెడుతున్న శుభ సందర్భంలో రాజు దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన సీనియర్ రిపోర్టర్ రామాంజనేయులు మీడియా రిపోర్టర్ రామాంజనేయులు మాట్లాడుతూ ఇంకా ముందు ముందు ఇలాంటి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు ఎన్నో మరెన్నో జరుపుకోవాలని, మీ అన్యోన్య దాంపత్యం ఇలాగే వందేళ్లు గడపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ఆభగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ మీ కుటుంబం పై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ జోగులాంబ గద్వాల జిల్లా సీనియర్ రిపోర్టర్ రామాంజనేయులు

# శ్రీ బూనీల సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో పంచాంగ శ్రవణం.



నర్సంపేట మార్చి31(వుదయం ప్రతినిధి): నర్సంపేట పట్టణంలో ఆదివారం రోజున శ్రీ భూనీల సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఉగాది పర్వదిన సందర్భంగా ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో శ్రీ విశ్వావసు నామ సంవత్సర పంచాంగమునకు ఆలయ కమిటీ చైర్మన్ ఎర్ర. జగన్మోహన్ రెడ్డి బృందం సమక్షంలో ఘనపతి పూజ పుణ్యాహావాచనము, తదనంతరం కంకణాలు అందజేశారు. ఆనంతరం వస్త్రారాది రాశి ఫలాలు నవనాయక పాడి పంటలు వర్షాబావ పరిస్థితి ఆర్థిక విషయాలు గ్రహచారము మొత్తానికి గతంలో కంటే ఈ సంవత్సరము ప్రజలకు శాంతి ఆరోగ్యం శుభం కలిగే ఫలితాలు ఉ%శీ%టాయుని వివరించారు. ఆనంతరం చైర్మన్ ఎర్ర. జగన్మోహన్ రెడ్డి కమిటీ బృందం అందరికి సన్మానం చేశారు. ఈ సందర్భంగా శ్రీ రెడ్డి మాట్లాడుతు పంచాంగ శ్రవణం అనేది ఉగాది రోజు వినడం శ్రేయోదాయకం రాశి ఫలాలు తెలుసుకోవాలి అందరికి ఉగాది పర్వదిన శుభాకాంక్షలు చెప్పారు. ఈ కార్యక్రమములో ఉపాధ్యక్షులు దుబ్బ. రమేష్, కార్యదర్శి. వెంశెట్టి. శ్రీనివాస్, గౌరవ సలహాదారు. బాల్నే. సర్వేషం, సభ్యులు. చింతల. నిరంజన్, బండారి. దామోదర్, రామగోని. సుధాకర్, నల్ల. మనోహర్ రెడ్డి, కొదాటి. వీరస్వామి వీరమనేని.వెంకటేశ్వర రావు, సింగిరికొండ. రవీందర్ గుప్త, రేమిడి కట్టయ్య, శ్రీరామ్ ఈస్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

# కోనాపురం శ్రీ లక్ష్మీనరసింహస్వామి ధ్వజ స్తంభం దాతలుగా గ్రామ యువకులు

**మరి కొంతమంది దాతల కోసం కోనాపురం. నరసింహ స్వామి ఎదురుచూపులు**
**సుమారు రెండు లక్షల వ్యయంతో ధ్వజ స్తంభం ఏర్పాటుకు యువకుల ముందడుగు.**



చెన్నారావుపేట. మార్చి31(వుదయం ప్రతినిధి): వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలం, కోనాపురం గ్రామంలోని లక్ష్మీ నరసింహస్వామి దేవాలయ ధ్వజ స్తంభం ప్రతిష్టాపనకు దాతలుగా ఒకే తరగతికి చెందిన గ్రామ యువకులు ముందుకు వచ్చారు.ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని యువకులు మండల నాగరాజు, దౌతపురం రఘు, పున్నం రవికుమార్, ఈర నవీన్, కుండే అఖిల్, బాదావత్ నాగరాజు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ధ్వజ స్తంభం సుమారు రెండు లక్షల రూపాయలతో ప్రతిష్టాపన చేస్తామని ఆలయ అర్చకులకు, కమిటీ సభ్యులకు తెలియజేశారు.కోనాపురం గ్రామంలోని ఒక తరగతికి చెందినటువంటి విద్యార్థులు కోనాపురం గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంకు ధ్వజ స్తంభం ఏర్పాటుకు దాతలుగా ముందుకు వచ్చినటువంటి గ్రామ యువకులను కమిటీ సభ్యులు, గ్రామస్తులు, అభినందించారు.